మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
గురువారం | 27 | జూలై | 2023 | పేజీలు : 7

## తెలంగాణకు జీవితం అంకితం చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్



7 లో

# రేపు 'కేసీఆర్ విద్యాబంధు'

**ఎస్సీ, ఎస్టీలతో సమానంగా బిసి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు వసతులు**

**- 28న బిసి మంత్రులు, బిసి సంఘాల నేతల సమక్షంలో జీవో విడుదల, లోగో ఆవిష్కరణ**

**: బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**



కరీంనగర్ బ్యూరో, జులై 26 (మనం న్యూస్):ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతో సమానంగా బిసి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించనున్నట్లు బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. రాష్ట్రంలో బిసి విద్యా సంబంధిత అంశాలైన జాతీయ సంస్థల్లో బిసి రియంబర్స్‌మెంట్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు సకల వసతులు వంటి నూతన కార్యక్రమాలకు సంబంధించిన జీవో, నూతన లోగో విడుదలను ఈ నెల 28వ తేదీన బిసి మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, వి.శ్రీనివాస్ గౌడ్ తో పాటు బిసి సంఘం నేతలు ఆర్.కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇతర నేతల సమక్షంలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. బుధవారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యనే అన్నింటికి మూలమని, సామాజిక సమానత్వం విద్యతోనే సాధ్యమనే గొప్ప నిర్ణయంతో ముఖ్యమంత్రి బిసిలకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. నిన్ననే తెలంగాణ బిసి బిడ్డలకు జాతీయ స్థాయిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ లోని ప్రతిష్టాత్మక ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్ తదితర 200కు పైగా విద్యాసంస్థల్లో ఫీజు రియంబర్స్‌మెంట్ అందజేసే పథకాన్ని ప్రకటించుకున్నామన్నారు. వెనుకబడిన వర్గాల పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ల విద్యార్థులకు తీపికబురు కేసీఆర్ సర్కార్ అందిస్తుందన్నారు, ప్రీమెట్రిక్ హాస్టల్ విద్యార్థుల మాదిరే రాష్ట్రంలోని బిసి పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ల విద్యార్థులకు సైతం సంపూర్ణ వసతులు కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 302 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలోని 34వేలకు పైగా బిసి విద్యార్థులకు ఈ సంవత్సరం నుండి భోజన వసతితో పాటు పూర్తి స్థాయిలో కాస్మొటిక్ ఛార్జీలు, ఉలన్ బ్లాంకెట్స్, బెడ్ షీట్స్, కార్పెట్స్, నోట్ బుక్స్ తదితర సౌకర్యాలను కల్పించనున్నట్లు ఆయన వివరించారు. గతంలో భోజన వసతి మాత్రమే అందజేసేవాళ్లమని, నేటి నిర్ణయంతో విద్యార్థులు మరింత ఉత్సాహంతో విద్యను అభ్యసించి రాష్ట్రం పేరును నిలబెడతారని ఆశాభావం వ్యక్తం చేసారు.

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జె.అరుణశ్రీ



6 లో

# వర్షాలతో జాగ్రత్త..

**అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు**

**కలెక్టర్ అనురాగ్ జయంతి**

రాజన్న సిరిసిల్ల, జులై 26, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిరంతరం కురుస్తున్న వర్షాల దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అయితే తప్ప బయటికి వెళ్లవద్దని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పేర్కొన్నారు. జిల్లాలో వారం రోజులుగా కురుస్తున్న విస్తారమైన వర్షాల నేపథ్యంలో జిల్లా అదనపు కలెక్టర్ లు, ఆర్డీవోలు, అన్నీ ప్రభుత్వ జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ రెవెన్యూ, పోలీస్, పురపాలక, ఇరిగేషన్, పంచాయితీ రాజ్, వైద్యఆరోగ్య క్షేత అధికారులతో బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ రానున్న మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సంబంధిత ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మిగతా 2లో..



## బిజెపి ప్రభుత్వాల వైఫల్యం వల్లే మణిపూర్‌లో నరమేధం

ఎలుక ఆంజనేయులు



తిమ్మాపూర్, జులై 26 (మనం న్యూస్): మణి పూర్ లో వరుసగా జరు గుతున్న హింసా త్మక ఘట నలు, మహిళలపై అకృ త్యాలకు కేంద్ర, ఆ రాష్ట్ర ప్రభుత్వాల వైఫ ల్యమే కార ణమని, మానవత దృక్ప థంతో ప్రతి ఒక్కరు ఈ ఘటనలను తీవ్రం గా ఖం డించాలని ఎస్సీ,ఎస్టీ అ ట్రాసిటీ సభ్యులు ఎలుక ఆంజనేయులు పిలుపు నిచ్చారు. బుధవారం ఆ యన మీడియాతో మాట్లాడుతూ కేంద్రంతో పాటు రాష్ట్రంలోని బిజెపి ప్రభు త్వాల వైఫల్యాల కారణంగానే మణిపూర్ లో హింసా త్మక ఘటనలు చోటుచేసుకుంటూ, ఎందరో అమాయ కులు మృత్యువాత పడ్డారని విమర్శించారు. మహిళలకు భద్రత కల్పించలేని ఈ బిజెపి ప్రభుత్వం ఎందుకని ఆయన ప్రశ్నించారు. మేధావులతో పాటు ప్రజాస్వా మ్యవాదులు మణిపూర్ లో మహిళలపై జరుగుతు న్న ఆకృత్యాలను ఎండగట్టాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయప డ్డారు. బాధితుల కు అండగా నిలవాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించు కోవాల్సిన తరు ణం ఆసన్నమైందని, మణిపూర్ హింసాత్మక ఘటనకు నైతిక బాధ్యత వహించి ఆ రాష్ట్ర ముఖ్య మంత్రి తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# వర్షాలతో జాగ్రత్త..

మొదటి పేజీ తరువాయి..

సూచించారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేక సురక్షిత చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే నిండిన చెరువులు, కుం టల పరిస్తితి ని కనిపెట్టుకుని ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకో వాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడైనా రోడ్లు దెబ్బతింటే వెంటనే పునరుద్ధరిం చాలన్నారు. గ్రామాల్లో తాగునీటి ట్యాంకులను ప్రతి పదిరోజులకు ఒకసారి తప్పకుండా శుభ్రం చేయాలని, సీజనల్ , కీటక జనిత వ్యాధులు ప్రబలకుం డా అవసరమైన అన్నీ చర్యలు చేపట్టాలని సూచించారు. మంగళవారం శుక్రవారం డ్రై డే చేపట్టాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లాలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా , అన్ని విధాల కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు.

### మానేరు, మూలవాగు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:

జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎగువ మానేరు ప్రాజెక్టు, నిమ్మపల్లి ప్రాజెక్టు నిండి మత్తడి పోస్తుననందున మానేరు, మూలవాగు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు . జలాశయాలు, చెరువులు, వాగుల ,ప్రాజెక్టు ల వద్దకు ఎవరు వెల్లద్దు అని అదేవిధంగా మత్స్యకారులు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదని అన్నారు. మానేరు, మూలవాగు సరిహద్దు గ్రామాల సర్పంచ్ లు , కార్యదర్శులు మానేరు, మూలవాగు వద్దకు ప్రజలు వెళ్ళకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. హెచ్చరిక ఫ్లెక్సీ లు పెట్టాలన్నారు. ప్రజలందరికీ తెలిసేలా గ్రామాల్లో టామ్ టామ్ చేయించాలన్నారు. గ్రామాలలో పాత ఇండ్లు, గుడిశలలో, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కూలిపోయే పరిస్థితిలో ఉంటే వెంటనే రెవెన్యూ అధికారులకు సమాచారం అందిస్తే సురక్షిత ప్రదేశాలకు తరలిస్తామన్నారు. ఇప్పటికే ప్రమాదకరంగా వరద నీరు ప్రవహిస్తున్న లో లెవెల్ వంతెనలు ఉన్న వాగుల వద్ద బారి కేడ్లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా, ఉధృతంగా ప్రవహించినా అక్కడికి ఆ గ్రామ ప్రజలు వెళ్లకుండా,ప్రజలు వెంటనే స్థానిక రెవెన్యూ , పోలీస్ అధికారుల కు సమాచారం అందించాలన్నారు.

### : కంట్రోల్ రూం ఫిర్యాదులు ,వినతుల పై వెంటనే స్పందించాలి:

వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఫిర్యాదులు ,వినతుల పై వెంటనే స్పందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు . అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం, సమాచారం అందిం చేందుకు ప్రజలు కంట్రోల్ రూం నెంబర్ 93986 84240 సంప్రదించా లన్నారు. 24 గంటలు ఈ కంట్రోల్ రూం పని చేస్తుందన్నారు.

### అధికారులు హెడ్ క్వార్టర్ వదిలి వెళ్లొద్దు:

జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ, ఆస్తి, జంతు నష్టం వా టిల్లకుండా ఎప్పటికప్పుడు జిల్లా , క్షేత్ర అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరిస్థితి మెరుగు పడేవరకు చెరువుల, వాగుల వద్ద చేపలు పట్టడానికి, స్నానాలకు అనుమతిం చవద్దని కలెక్టర్ ఆదేశించారు. వర్షాలు ముగిసే వరకూ స్థానికంగానే అందుబాటులో ఉంటూ వర్ష పరిస్థితిని కనిపెట్టుకొని ఉండాలన్నారు.

# ప్రణాళికాబద్ధంగా ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను పూర్తిచేయాలి

**- ప్రతి క్లస్టర్ పరిధిలో 10 ఎకరాలలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ 2 వారాల్లో పూర్తిచేయాలి**

**- ప్రతి ఎకరానికి ఆయిల్ ఫామ్ మొక్కలకు,డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడి రైతులకు వివరించాలి**

**- అంతర్ పంటల సాగుపై అవగాహన కల్పించాలి**

**- ప్రతి రైతు వేదిక వద్ద 10రోజులలో మౌళిక వసతులు కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



జిల్లా ఉద్యానవవన శాఖ అధికారి జగన్ మోహన్‌రెడ్డి,వ్యవసాయశాఖ అధికారి ఆదిరెడ్డి,పెద్దపల్లి హార్టికల్చర్ అధికారి ఏ.జ్యోతి,రామగుండం,మంథని హార్టికల్చర్ అధికారి జె.శ్రీకాంత్,వ్యవసాయశాఖ ఏడిఏలు,మండల వ్యవసాయశాఖ అధికారులు,వ్యవసాయ విస్తరణ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



పెద్దపల్లి,జూలై 26(మనం ప్రతినిధి) : జిల్లాలో ఆయిల్ ఫామ్ లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో క్లస్టర్,డివిజన్ వారీగా సాగుచేస్తున్న ఆయిల్ ఫామ్ పంటల సాగు,రైతు వేదికల వినియోగంపై సంబంధిత అధికారులతో సమీక్షిం చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నదని,ఆయిల్ ఫామ్ సాగు ఎంతో లాభదాయకం అని,రైతులు ప్రత్యామ్నాయ పంట క్రింద ఆయిల్ ఫామ్ సాగు చేయాలని అన్నారు.1991 సంవత్సరంలో భారతదేశం 30 శాతం తినే నూనె దిగుబడి చేసుకుంటే,నేడ మన దేశం 97 శాతం తినే నూనె దిగుబడి చేసుకుంటున్నామని,ఆయిల్ ఫామ్ సాగు వల్ల రైతులకు,దేశానికి ఆర్థికంగా దోహదపడుతుందని కలెక్టర్ తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగు ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని,ప్రతి 15 రోజులకు ఒకసారి అయిల్ ఫామ్ సాగుపై విస్త ృత సమావేశం నిర్వహించడం జరుగుతుందని,వచ్చే రివ్యూ సమావేశం నాటటికి ప్రతి క్లస్టర్లో 10 ఎకరాలకు పైగా ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తిచేయాలని లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.వ్యవసాయ క్లస్టర్ పరిధిలో ఉన్న 5 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న పెద్ద రైతులను, ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకొని ఆయిల్ ఫామ్ సాగు వల్ల కలిగే విస్త ృతే ప్రయోజనాలను వివరిస్తూ ప్రణాళిక బద్ధంగా లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతులకు ఆయిల్ ఫామ్ సాగు వల్ల మొదటి మూడు సంవత్సరాల అంతర్ పంటల సాగుతో ఆదాయం పొంద వచ్చని,మూడవ సంవత్సరం నుంచి లక్ష వరకు ఎకరానికి ఆదాయం సమకూరుతుందని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రతి ఎక రం ఆయిల్ ఫామ్ సాగులో మొక్కలు నాటేందుకు,డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రభుత్వం అందించే సబ్సిడి,వీటికి అదనంగా మొదటి నాలుగు సంవత్సరాలు ఆయిల్ ఫామ్ సాగు చేసే ప్రతి ఎకరానికి అందించే 4 వేల 200 రూపాయల ప్రోత్సాహకం గురించి రైతులకు వివరించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు,వ్యవసాయ అధికారులు,ఉద్యాన శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి తప్పనిసరిగా నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి 15 రోజులకు వారి క్లస్టర్ పరిధిలో కనీసం 10 ఎకరాలలో ఆయిల్ ఫామ్ మొక్కల ప్లాంటేషన్ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు.ఆయిల్ ఫామ్ సాగు నల్ల వచ్చే ఆదాయం గురించి రైతులతో మాట్లాడి ఎంత దిగుబడి వస్తుంది. ఎంత లాభం వస్తుంది. విపులంగా చర్చించి ప్లాంటేషన్ చేసే విధంగా చూడాలని,వ్యవసాయ విస్తరణ అధికారులు నూతన విధానాలతో రైతులకు అవగాహన కల్పించాలని,గతంలో ఆయిల్ ఫామ్ సాగు చేసిన రైతుల పొలాల వీడియోలు,వాళ్ళు ప్రస్తుతం సంపాదిస్తున్న ఆదాయ వివరాల వీడియోలను రైతులకు చూపించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 54 రైతు వేదికలలో త్రాగునీటి సౌకర్యం,టాయిలెట్లు మొదలగు మౌళిక వసతులు లోటు ఎక్కడైనా ఉంటే పనులు పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. వ్యవసాయ అంశాలపై రైతులకు ఎప్పటికప్పుడు అవసరమైన పరిజ్ఞానం అందించే విజ్ఞాన కేంద్రాలుగా రైతు వేదికలు పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.రైతు వేదిక పరిధిలోని క్లస్టర్ పరిధిలో ఆధునిక పద్ధతులను వినియోగిస్తూ మంచి లాభాలు ఆర్జించిన రైతుల వివరాలు ఫోటోలతో పెట్టాలని కలెక్టర్ తెలిపారు. రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉన్న,ఉండే సమయాన్ని వివరిస్తూ బోర్డు ఏర్పాటు చేయాలని,ప్రతిరోజు కొంత సమయం అందుబాటులో ఉండి రైతులతో చర్చించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి శుక్రవారం రైతు వేదికలో తప్పనిసరిగా రైతులతో ఆధునిక సాగు పద్ధతులు,వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశాలకు మండల వ్యవసాయ అధికారులు మండల ప్రత్యేక అధికారులు, వ్యవసాయశాఖ ఏడీలు హాజరుకావాలని అన్నారు.రైతు వేదికలలో ప్లాస్టిక్ ఫ్లెక్సీలు నివారించాలని,బ్లాక్ బోర్డ్ ఏర్పాటు చేసి కలర్ చాకులతో వివరాలు ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో

# ప్రభుత్వోద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా



మంచిర్యాల, జులై 26 (మనం న్యూస్): ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వైద్యశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రతిభ, వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వి.ఆర్.ఎ.లను పర్మనెంట్ చేస్తూ వివిధ ప్రభుత్వ శాఖలలోకి తీసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. జూలై 1, 2023 నుండి పి.ఆర్.సి. అమలు కొరకు పే రివిజన్ కమిషన్ ఏర్పాటు చేయాలని, ఐ.ఆర్. 40 శాతం ఇవ్వాలని, బకాయి ఉన్న మూడు డి.ఎ.లు తక్షణమే మంజూరు చేయాలని, సి.పి.ఎస్. రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, జి.ఓ. 317ను పునః సమీక్షించి స్థానికత ఆధారంగా బాధితులకు న్యాయం చేయాలని, 2019 సంవత్సరం సంబంధించిన అలవెన్సులు, రుణాలు, అడ్వాన్సుల జి.ఓ.లు విడుదల చేయాలని, ప్రతి నెల 1వ తేదీన జీతాలు, పెన్షన్లు అందించాలని, ప్రభుత్వ ఖజానాలో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులు మంజూరు చేయాలని, క్రొత్త జోనల్ వ్యవస్థ ప్రకారం సిబ్బంది జాబితా తయారు చేసి నూతన పోస్టులు మంజూరు చేయాలని, అనుభవం ప్రకారం పదోన్నతులు కల్పించాలని, బదిలీల ప్రక్రియ చేపట్టాలని, అర్హులైన ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇంటి స్థలం ఇవ్వాలని, ఉ ద్యోగి ఆరోగ్య పథకం కార్డును అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో ఉపయోగపడే విధంగా కార్పస్ ఫండ్, విధి విధానాలతో ఉ ద్యోగ, ఉపాధ్యాయుల సంఘాలతో ఒక కమిటి ఏర్పాటు చేయాలని, నూతనంగా ఏర్పాటు చేసిన 23 జిల్లా కేంద్రాల్లో అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను మారుమూల ప్రాంతాల వరకు అర్హులైన లబ్దిదారులకు అందించే ప్రక్రియలో విశేష సేవలు అందిస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎ.డి. తులసి దేవి, ఏ.ఓ. లు ఈశ్వరయ్య, శ్రీనివాస్, కార్యాలయ పర్యవేక్షకులు అన్నపూర్ణ, నాగేశ్వర్రావు, నర్సయ్య, శంకర్, అనిల్, నాగయ్య, ఎండి. ఖాజా నియాజొద్దీన్, సీనియర్ సహాయకులు మహేష్, జూనియర్ సహాయకులు ప్రేమ్సాగర్, రవీందర్, శంకరయ్య, లింగయ్య, ఈశ్వర్, మహబూబ్, శాంతయ్య, వలి హైదరాబాబా, కోశాధికారి కె.సోఫియా ఒలివర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ అమరవీరులకు ఘన నివాళి




సిరిసిల్ల అర్బన్, జులై 26 (మనం న్యూస్): కార్గిల్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా బుధవారం పట్టణంలోని వైజయంతి యుద్ధ ట్యాంక్ వద్ద అమరులైన వీర జవాన్లకు బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యక్షుడు చిట్టబోయిన రాకేష్, నవీన్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కొమిరెడ్డి కరమ్



మల్లాపూర్, జులై 26 (మనం న్యూస్ ): మండల కేంద్రానికి చెందిన గడ్డం హనుమంత రెడ్డి ఇటీవల మృతి చెందగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సుప్రీం కోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరమ్ బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోట సంతోష్ , ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి, నల్ల ఏకాంబరం, న్యాయవాది సురభి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌కు మంత్రి పదవి ఇచ్చి పార్టీకి జోష్ తేవాలి

### బిజెపి ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి రాజేందర్



జమ్మికుంట, జులై 26 (మనం న్యూస్): కరీంనగర్ ఎంపి, బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు బండి సంజయ్ కుమార్‌కు కేంద్ర మంత్రి పదవి ఇచ్చి రాష్ట్రంలో బిజెపికి జోష్ తీసుకురావాలని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ పార్టీ అధిష్టానాన్ని కోరారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్‌ను రాష్ట్రంలో పూర్తిస్థాయిలో వాడుకుంటేనే పార్టీకి బలంగా ఉంటుందని, ఈ నేపథ్యంలో కేంద్ర నాయకత్వం మంత్రి బాధ్యతలు అప్పగించాలన్నారు. తెలంగాణ పల్లెల్లో నరేంద్ర మోడీ నాయకత్వం బలపరుస్తూ, కమలం గుర్తును పరిచయం చేసిన వ్యక్తి బండి సంజయ్ కుమార్ అన్నారు. అలాంటి వ్యక్తిని అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించడం బాధకరమని, ఎన్నికల సమయంలో బిజెపి ముందుకెళ్లాలంటే అన్ని విధాలా బలంగా ఉండాలన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి విజయం సాధించాలంటే బండి సంజయ్‌కి కీలక పదవి అప్పగించాలని మేధావి వర్గంతో పాటు పార్టీ శ్రేణులు భావిస్తున్నాయని తెలిపారు.

## విజయ్ మోడలిస్ట్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం




మందమర్రి, జులై 26 (మనం న్యూస్): కార్గిల్ విజయ్ దివాస్ పాక్ పై భారత్ సాధించిన విజయానికి సంకేతం దేశ రక్షణలో అమరులైన వీరులందరికీ లయన్స్ క్లబ్ ఆఫ్ మంద మర్రి ఆధ్వర్యంలోజోహార్లు తెలియజేశారు. బుధవారం మంద మరిలో విజయ్ మోడలిస్ట్ అవార్డు గ్రహీత రాజేష్ ఫిఫ్వాల్ కు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మందమర్రి లైన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆగుళ్ల తిరుమలేష్ మాట్లాడుతూ రిటైర్డ్ ఆర్మీ జవాన్ రాజేష్ ఫిఫ్వాల్ 1985లో ఆర్మీలో చేరి ట్రైనింగ్ అనంతరం చైనా సరిహద్దుల్లో మొట్టమొదటిసారిగా డ్యూటీ చేశాడు తర్వాత 1999లో కార్గిల్ యుద్ధ సమయంలో పఠాన్ కోట్ నుండి కార్గిల్ వరకు బుల్లెట్లు బాంబులు అందించడంలో కీలకపాత్ర పోషించారని యుద్ధం విజయం సాధించినందుకు గాను ఆపరేషన్ విజయ్ అని అప్పటి కేంద్ర ప్రభుత్వం నామ కరణం చేసిందని తెలిపారు.2005లో ఆర్మీ పదవి విరమణ అనంతరం గన్ను వదిలి పెన్ను పట్టి ఐదు పుస్తకాలు దేశభక్తి పైన రాయడం జరిగిందని అప్పటి గవర్నర్ రమేష్ ఠాకూర్ అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు తను రాసిన పుస్తకాలు అందజేయగా ప్రత్యేకంగా అభినందించారను అన్నా రు. దేశానికి సేవ చేసిన ఆర్మీ జవాన్ ని మేము సన్మానిం చుకోవడం ఆనందంగా ఉందని అతడు దేశానికి చేసిన సేవలను అభినందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మందమరి లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొక్కుల మధు. కోశాధికారి తవటం శ్రీనివాస్. కొట్ల అనిత. నాకోటి వెంక టేశ్వర్లు లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రీ గార్డ్స్ ఏర్పాటును పరిశీలించిన కమిషనర్



మెట్‌పల్లి, జులై 26 (మనం న్యూస్): హరితహారం లో భాగంగా మెట్ పల్లి జాతీయ రహదారి నుంచి వెటర్నరీ కాలేజీ వరకు చేపట్టిన ట్రీ గార్డ్స్ ఏర్పాటును బుధవారం మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిలో నాటిన అన్ని మొక్కలకు ట్రీ గార్డులు ఏర్పాటు చేయాని సూచించారు. ప్రతిరోజు మొక్కలకు నీరు పోసి మొక్కల చుట్టూ సాసరింగ్ చేయాలన్నారు. డివైడర్ పై నాటిన మొక్కలకు కత్తిరిస్తూ సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.

## ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలి

### వైఎస్సార్ టిపి అధ్యక్షులు రాము



రాజన్న సిరిసిల్ల, జులై 26, (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ఆవిర్భావం కోసం పోరాటం చేసిన ప్రజలు, ఉద్యోగులు, ప్రజా సంఘాలు, అడ్వకేట్లు, మేధావులైన ఉద్యమకారులపై కేసులు ఎత్తివేయాలని వైఎస్సార్ టిపి జిల్లా అధ్యక్షులు చొక్కాల రాము డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉద్యమం కారణంగా జిల్లాలో కలెక్టర్, ఎస్పీ, జిల్లా పరిషత్ కార్యాలయాలు లాంటి ఎన్నో రకాల లబ్ధి పొందడం జరిగిందని గుర్తుచేశారు. మంత్రి కెటిఆర్ చొరవ తీసుకొని ఉద్యమకారులపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అన్నల్దాస్ వేణు, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేని మల్లేష్ యాదవ్, మైలారం తిరుపతి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# దున్నపోతుకు వినతి పత్రం అందించి..
# గ్రామపంచాయితీ కార్మికుల వినూత్న నిరసన



ఇల్లందకుంట, జులై 26 (మనం న్యూస్)ః తమ సమస్యల పరిష్కారం కోసం గత 21 రోజులుగా సమ్మె నిర్వహిస్తోన్నా రాష్ట్ర ప్రభుత్వంలో చలనం లేదని పేర్కొంటూ కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలో గ్రామపంచాయితీ కార్మికులు బుధవారం వినూత్నంగా నిరసన తెలిపారు. సమ్మె కార్యక్రమంలో భాగంగా దున్నపోతుతో ప్రదర్శన నిర్వహించి దానికి వినతి పత్రం అందించి ప్రభుత్వ తీరు పట్ల వ్యతిరేకత వ్యక్తం చేశారు. అనంతరం గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ కొప్పుల శంకర్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలని గత రెండేళ్లుగా ప్రజాప్రతినిధులు, అధికారులకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోకపోవడంతోనే సమ్మెకు దిగినట్లు తెలిపారు. తక్షణమే సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 27న కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నాకు పెద్ద ఎత్తున కార్మికులు కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు గంధసిరి సంపత్, రామంచ రాజేందర్, మండల అధ్యక్షులు కొత్తూరు మల్లయ్య, మండల కార్యదర్శి గురుకుల బాబు, కొమురయ్య ,శ్రీనివాస్, రమేష్, మరపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెకు సత్యప్రసన్న మద్ధతు



రామడుగు, జులై 26 (మనం న్యూస్)ః సమస్యల పరిష్కారం కోసం గత 21 రోజులుగా గ్రామపంచాయితీ కార్మికులు, సిబ్బంది చేపట్టిన సమ్మెకు గోపాల్‌రావుపేట సర్పంచ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కర్ర సత్యప్రసన్న రెడ్డి మద్ధతు ప్రకటించారు. బుధవారం సమ్మె శిబిరాన్ని సందర్శించిన ఆమె కార్మికులు, సిబ్బందికి సంఘీభావం ప్రకటించారు. అనంతరం సత్యప్రసన్న మాట్లాడుతూ 21 రోజులుగా కార్మికులు, సిబ్బంది సమ్మె చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరించడం సరైంది కాదన్నారు. వారి న్యాయమైన కోర్కెలను తక్షణమే పరిష్కరించే దిశగా సిఎం కెసిఆర్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు, సిబ్బంది సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమ కమాన్ కూల్చివేత కాంగ్రెస్ పోరాట ఫలితమే

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు విలాస్‌రెడ్డి

కరీంనగర్, జులై 26 (మనం న్యూస్)ః కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పోరాటాల ఫలితంగానే 12వ డివిజన్ కార్పొరేటర్ తోట రాములు, తన కుటుంబ సభ్యుల పేరిట నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కమాన్‌ను కూల్చివేశారని సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం విలాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక నగర కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు దన్నసింగ్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన ప్రజాప్రతినిధులే నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు సాగించడం సరైంది కాదన్నారు. అక్రమంగా నిర్మిస్తోన్న కమాన్ గురించి కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టడంతో పాటు కోర్టులో మున్సిపల్ అధికారులకు చుక్కెదురయ్యే సరికి విధిలేని పరిస్థితిలో దాన్ని తొలగించారని వ్యాఖ్యానించారు. ఈ నిర్మాణం విషయంలో అది ఎప్పుడు కట్టింది, ఎప్పుడు కూల్చింది తెలియదని సంబంధిత మున్సిపల్ అధికారులు వ్యాఖ్యానించడం వారి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. ఇంత జరుగుతున్నా సదరు కార్పొరేటర్ మాత్రం కమాన్‌ను తిరిగి నిర్మిస్తానని వ్యాఖ్యలు చేశారని, అదే జరిగితే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని, తప్పనిసరిగా అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్




నాయకులు ఎండి చాంద్, షబానా మహమ్మద్, ఊరడి లత, ముల్కల కవిత, షేక్ శేహెన్షా, అన్నే జ్యోతి రెడ్డి, మహమ్మద్ భారీ, బషీర్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి చెక్కు అందించిన విద్యుత్ శాఖ అధికారులు



జమ్మికుంట, జులై 26 (మనం న్యూస్)ః జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన చిలుక ప్రశాంత్ (24) గత సంవత్సరం జనవరిలో విద్యుత్ షాక్ తో మృతి చెందగా టీఎస్ ఎన్పీడీసీఎల్ అధికారులు బుధవారం ఐదు లక్షల రూపాయల విలువ చేసే చెక్కును మృతుని తల్లిదండ్రులకు అందించారు. స్థానిక కొత్తపల్లి సబ్ స్టేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ ఆధ్వర్యంలో హుజరాబాద్ ఏ డి ఈ రాజేందర్ చేతుల మీదుగా చెక్కును మృతుడి తల్లిదండ్రులు చిలక కోమల, కుమారస్వామిలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ రవీందర్, మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 21వ రోజుకు చేరిన గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె




చిగురుమామిడి, జులై 26 (మనం న్యూస్)ః తమ సమస్యల పరిష్కారం కోరుతూ గ్రామపంచాయితీ సిబ్బంది, కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారంకు 21వ రోజుకు చేరింది. ఇందులో భాగంగా చిగురుమామిడి మండల కేంద్రంలో గ్రామపంచాయితీ సిబ్బంది, కార్మికుల జెఏసి ఆధ్వర్యంలో సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా పలువురు జెఏసి నాయకులు మాట్లాడుతూ గత 21వ రోజులుగా సిబ్బంది, కార్మికులు సమ్మె బాట పట్టినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వంలో కనీస చలనం లేకపోవడం దురదృష్టకరమన్నారు. న్యాయమైన కోర్కెలను తీర్చడంలో పాలకులు అనుసరిస్తోన్న వైఖరి సరైంది కాదన్నారు. 51వ జివోను రద్దు చేసి, 19వేల5వందల రూపాయాల కనీస వేతనాన్ని ప్రభుత్వ ఖజానా నుండి నేరుగా సిబ్బంది ఖాతాల్లో జమ చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని తొలగించి, కేటగిరిల వారిగా హోదాలు కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించి ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలకు పది లక్షల రూపాయల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది యూనియన్ రాష్ట కార్యదర్శి బింగి గణేష్, మండల అధ్యక్షులు వేల్పుల రాములు, జిల్లా అధ్యక్షులు మారెల్ల రాజేష్, నాయకులు శంకరాచారి, శంకర్ బాబు, సాంబయ్య, రాజేశం, అనిల్, జయ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్గిల్ విజయ్ దివస్



కోరుట్ల, జులై 26 (మనం న్యూస్)ః కోరుట్ల పట్టణంలోని కార్గిల్ చౌరస్తా వద్ద బిజెవైఎం పట్టణ అధ్యక్షులు కలాల సాయి చంద్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశాన్ని కబళించడానికి వచ్చిన శత్రువుల వెన్నులో వణుకు పుట్టేలా వీరోచితంగా పోరాడి వీరమరణం పొందిన 527 మంది జవాన్లను స్మరించుకుంటూ ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ రావు, పట్టణ అధ్యక్షుడు టీవీ శేఖర్, కౌన్సిలర్ పెండం గణేష్, జిల్లా అధికార ప్రతినిధి తిరుమల వాసు, పట్టణ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, గిన్నెల విద్యాసాగర్,సుధా వేణి మహేష్ సోరుపాక రమేష్, బండారి వెంకటి, విజయ్, బిజెవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసి ప్రయాణీకులకు శుభవార్త

## నేటి నుంచి అమల్లోకి టి9 పాస్



కొమురంభీం ఆసిఫాబాద్, జులై 26 (మనం న్యూస్)ః ఆసిఫాబాద్ పట్టణ, పరిసర ప్రాంత ప్రయాణికు లకు గురువారం నుంచి టి9 పాస్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు టిఎస్ ఆర్టీసి ఆసిఫాబాద్ డిపో మేనేజర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. టికెట్ ధర 50 రూపాయలతో తీసుకున్న వారు పల్లె వెలుగు బస్సుల్లో ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ప్రయాణించే వీలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ టి9 పాస్ ద్వారా 30 కిలోమీటర్ల పరిధిలో రానుపోను ప్రయాణించే వెసులుబాటు ఉంటుందని, దీని వల్ల ఒక్కొక్కరికి 10 నుంచి 30 రూపాయల వరకు ఆదా అవుతుందని వివరించారు. 20 రూపాయల కాంబితో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ప్రయాణించే సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. టి9 (30) టికెట్ ప్రతి పల్లె వెలుగు బస్ కండక్టర్ వద్ద అందుబాటులో ఉంటుందని, ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీధర్ సూచించారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల హామీ మరిచిన కెసిఆర్

### కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ప్రవీణ్



మెట్‌పల్లి, జులై 26 (మనం న్యూస్)ః ఎన్నికల కు ముందు ఇల్లులేని ప్రతీ కుటుంబానికి డబుల్ బెడ్ రూం ఇల్లు కట్టిస్తానని ఓట్లెయించుకొని గెలిచిన కెసిఆర్ హామీని మరిచిపో యారని కాం గ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కో-ఆర్డినేట ర్ గోరుమంతుల ప్రవీణ్ విమర్శించారు. బుధవా రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇప్పటికీ ఒక్క డబుల్ బెడ్రూమ్ కూడా ఇవ్వని గ్రామాలు తొంబై శాతం పైగా ఉన్నాయన్నారు. స్థలం ఉండి ఇల్లు కట్టుకుంటే ఐదులక్షలు సహాయం చేస్తామని కెటిఆర్ గతంలో ప్రకటించి, మళ్లీ మూడు లక్షలు ఇస్తామని చెప్పారని, ఇప్పటికీ అది అమలు కాలేదన్నారు. కెసిఆర్, కెటిఆర్ సంక్షేమ పథకాలు కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నాయని ప్రవీణ్ విమర్శించారు. అనేక మంది నిరుపేదలు డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం ఎదురు చూస్తున్నారని, అయినప్పటికీ పాలకులకు చీమకుట్టినట్లయినా లేదన్నారు. రానున్న ఎన్నికల్లో అధికార బిఆర్ఎస్ పార్టీని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారని వ్యాఖ్యానించారు.

## ఇంటర్ ప్రవేశాల గడువు పెంపు

### డిఐఇఓ శ్రీధర్ సుమన్



కొమురం భీం ఆసిఫాబా ద్, జులై 26 (మనం న్యూస్)ః జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ జూనియర్ కళాశా లల్లో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రవేశాలకు గడువు పెంచి నట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. 31 వ తేదీ వరకు అడ్మిషన్ల గడువు పొడిగించినట్లు తెలిపారు. రెగ్యులర్ ఇంటర్ అడ్మిషన్లకు టిసి తప్పనిసరని స్పష్టం చేసారు. అడ్మిషన్ పొందగోరే విద్యార్థులు గడువు తేదీ ముగిసిన తర్వాత ఆగస్టు 1 నుండి 15 వ తేదీలోపు ఐదు వందల రూపాయల లేట్ ఫీజ్ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

## తక్షణమే సమస్య పరిష్కరించిన మున్సిపల్ చైర్మన్



జమ్మికుంట, జులై 26 (మనం న్యూస్)ః స్థానిక 30వ వార్డులో వర్షపు నీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లడం తో ఆయన వెంటనే స్పందించి మున్సిపల్ సిబ్బందితో కలిసి వెళ్లి సత్వరమే సమస్యను పరిష్కారం చేశారు. నిరంతరంగా కురు స్తోన్న వర్షాలకు 30 వ వార్డు యాక్సిస్ బ్యాంకు సమీపంలో లోతట్టు ప్రాంతంలోని ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరింది. ఈ సమస్యను కాలనీ వాసి వరంగంటి సతీష్, నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి తక్షణ మే స్పందించిన రాజేశ్వర్ రావు స్థానిక కౌన్సిలర్ మద్ది లావణ్య సంపత్‌తో కలిసి సమస్యాత్మక ప్రాంతానికి సిబ్బందితో వచ్చి సమస్యను పరిష్కారం చేశారు.

# ఆర్టీసి డిపో ముందు ఎఐటియుసి ధర్నా




సిరిసిల్ల టౌన్,జులై 26 (మనం న్యూస్)ః ప్రజా రవాణా వ్యవస్థ ఆర్టీసిని రక్షించుకోవాలని పిలుపునిస్తూ సిపిఐ అనుబంధ ఎఐటియుసి ఆధ్వర్యంలో బుధ వారం స్థానిక ఆర్టీసి డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, ఎఐటియుసి నాయకులు దేవయ్యలు మాట్లాడుతూ 50 వేల కోట్ల విలువైన ఆస్తులు కలిగిన ఆర్టీసిని కెసిఆర్ ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. 49వేల మంది ఆర్టీసీ కార్మికుల వేతనాన్ని 10 సంవత్సరాలుగా పెంచక ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. టిఎస్ ఆర్టీసిలో యూనియన్ ఎన్నికలు లేకుండా చేసిన కెసిఆర్ నియంతృత్వ విధానాలను అవలంభిస్తున్నారన్నారు. ఆర్టీసి విషయంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తోన్న తీరును నిరసిస్తూ, ఆర్టీసీ కార్మికులను ప్రజలను జాగృతం చేయడం కోసం ఈ నెల 26 నుంచి 30వ తేదీ వరకు ఆందోళనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా 27వ తేదీ ఉదయం 11 గంటలకు సిపిఐ కార్యాలయంలో ప్రజా సంఘాలు, పార్టీలతో రౌండ్ టేబుల్ సమావేశం, 28న ఆర్టీసీ కార్మికులు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు, ప్రజాసంఘా లతో కలిసి కలెక్టర్ కార్యాలయ ముట్టడి, 29వ తేదీ 11 గంటలకు మంత్రి కెటిఆర్ క్యాంప్ కార్యాలయ ముట్టడి, 30వతేదీన ప్రభుత్వ తీరును ప్రజల సమస్యలు పరిష్కారం, కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన ప్రభుత్వ హామీని అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించే కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ సందర్భం గా జిల్లాలోని ఆర్టీసి కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు పంతం రవి, మంత్రి చంద్రన్న, అజ్జవేను నాగరాజు, నల్ల చంద్రమౌళి, ఎఐటియుసి నాయకులు దేవన్న, భాను, వేల్పుల రవి, కొంపెల్లి నరసయ్య, పండగ బాబు, బి.శ్రీనివాస్, సిహెచ్.రాములు, యాదగిరి, రాజేందర్, శంకర్, బాలమల్లు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

### రాజరాజేశ్వరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

## సైనికులకు ఘన సన్మానం



కరీంనగర్, జులై 26 (మనం న్యూస్)ః కార్గిల్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్క రించుకొని బుధవారం కరీంనగ ర్‌లోని రాజరాజేశ్వరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉద్యోగ విర మణ పొందిన సైనికులను ఘ నంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా ఎక్స్ సర్వీస్‌మెన్ నల్ల వంశీ, దాది సాగర్, బి.రాజ్ కుమార్‌లను శాలువాలు, పుష్ప గుచ్ఛాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ యోగ మెడిటేషన్ కో-ఆర్డినేటర్ రాళ్ల బండి శంకరప్రసాద్ రెడ్డి, క్లబ్ ఉపాధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి, కార్యవర్గ సభ్యులు సంధి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లను తక్షణమే బాగు చేయాలని కాంగ్రెస్ వినూత్న నిరసన



ఇల్లంతకుంట, జులై 26 (మనం న్యూస్)ః మండల కేంద్రంలో ప్రధాన రహదారులను వెంటనే మరమ్మత్తు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రహదారులపై పాదయాత్ర చేపట్టి, రోడ్డుపై నిలిచిన నీటిలో చేపలు పట్టే వలలతో ఆందోళన నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రధాన రహదారులు అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయని, దీని వల్ల ప్రజలు అనేక అవస్థల పాలవుతున్నారన్నారు. స్థానికేతరుడైన శాసనసభ్యులు బాలకిషన్ ఇక్కడి సమస్యలను పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. మొద్దు నిద్రలో ఉన్న ప్రజాప్రతినిధులు, మండల అధికారులు కళ్లు తెరిచి వారం రోజుల్లోగా రోడ్డు పనులను ప్రారంభించాలని, లేని పక్షంలో కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి వచ్చి వారం రోజుల్లోగా పనులు ప్రారంభిస్తామని తెలియచేయడంతో వారు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనంతగిరి వినయ్ కుమార్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పసుల వెంకటి , అంతగిరి బాలపోచయ్య, మైనార్టీ విభాగం అధ్యక్షుడు జమాల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రోజు సంతోష్ , పట్టణ అధ్యక్షుడు మామిడి నరేష్ , రజనికాంత్,యసి సి సేల్ అధ్యక్షుడు మచ్చ రాజేశం,బద్దం ఎల్లారెడ్డి, అన్నడి సంపత్ రెడ్డి, బడుగు లింగం,సురేందర్, న్యాత బాబు,తూర్పు ప్రభాకర్ రెడ్డి, లచ్చిరెడ్డి,వెంకట రమణ రెడ్డి, చింతలపల్లి తిరుపతి రెడ్డి, రాంరెడ్డి, రమేష్ , గడ్డం అరవింద్ రెడ్డి,షాబోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.



## డిసిఆర్‌బి సిఐగా బాధ్యతలు స్వీకరించిన రమేష్

కొమురంభీం ఆసిఫాబాద్, జులై 26 (మనం న్యూస్)ః డిసిఆర్‌బి సిఐగా రమేశ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కె.సురేష్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ, సిఐ రమేష్‌కు అభినందనలు తెలిపారు.

## భారీ వర్షాలతో రహదారిపై విరిగిపడ్డ చెట్లను తొలగింపు

### స్పందించిన మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ



ముత్తారం,జూలై 26 మనం న్యూస్ ః వారం రోజులుగా కురుస్తున్న అడవిశ్రీరాంపూర్ నుండి ఖమ్మంపల్లి వెళ్లే రహదారిపై బర్ల సంజీవ్ ఇంటి వద్ద భారీ వృక్షం విరిగిపడగా ప్రజలు కాల్వశ్రీరాంపూర్ ఎంపీటీసీ దొడ్డ గీత రాణి బాలాజీ దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి జెసిబి సహాయంతో అడ్డుగా ఉన్న చెట్టును తొలగించి విద్యుత్ శాఖ వారిని పిలిపించి కరెంటు తీగలను,రహదారికి అడ్డుగా ఉన్న చెట్టును తొలగింపజేసిన గీతారాణి బాలాజీ సహకరించిన అడవిశ్రీరాంపూర్ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి బాలాజీకి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## హరితహారం



హుజురాబాద్ రూరల్, జులై 26 (మనం న్యూస్): హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1986 – 88 బ్యాచ్ ఎంపీసీ, బైపీసి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మైత్రి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిలుగా తహసీల్దార్ చింతల కోమల్ రెడ్డి , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిర, లెక్చరర్ పరమేశ్వర్, వేల్పుల రత్నం, డాక్టర్ తడికమళ్ళ శేఖర్‌లు హాజరై మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో గత 36 సంవత్సరాల క్రితం ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు కలిసి ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని తాము చదువుకున్న కళాశాలలో మొక్కలు నాటడం అనేది గర్వకారణమని అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గడ్డం ధర్మా రెడ్డి, కేసరి మధుకర్, గొస్కుల శ్రీనివాస్, బండ శ్రీనివాస్, గుంటి రవీందర్,సమ్మిరెడ్డి, గూడూరి జయపాల్ రెడ్డి, రమా దేవి,విజయ నిర్మల, పర్కాల జయశ్రీ, క్యాస శోభ, వింజమూరి సీత, గుజ్జుల సురేందర్ రెడ్డి, భూపతి సంపత్ కుమార్, మిల్కూరి రామచంద్రం, చోల్లేటి గంగాధర్, అంగీరస సంపత్ రావు, పుల్లూరి లక్ష్మీనారాయణ, డాక్టర్ తిరుపతయ్య, అయిత హరీష్, అరిగెల సమ్మయ్య, సుంకరి కుమార స్వామి, క్యాస అశోక్, మంచి కట్ల భాస్కర్, ఇమ్మడి బాబు, నందు పటేల్, జాకీర్ హుస్సేన్, యం డి లాల్ మహ్మద్, దేవరకొండ ఉమేష్, మోరే అంజయ్య, ఫకృద్దీన్, పంజాల తిరుపతి, రమేష్ బాబు, ఎవి.రామన్, గుర్రం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జె.అరుణశ్రీ



పెద్దపల్లి,జూలై 26(మనం ప్రతినిధి) : పెద్దపల్లి జిల్లా నూతన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా జె.అరుణశ్రీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జె.అరుణశ్రీ పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా బుధవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించే ముందు సమీకృత జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ చాంబర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణక్ష జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,కలెక్టర్ పరిపాలన అధికారి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# మణిపూర్ ఘర్షణలు అరికట్టడంలో

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### తక్షణమే రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలి

### ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ కౌన్సిల్ సభ్యులు జోజి రెడ్డి

కరీంనగర్, జులై 26 (మనం న్యూస్): మణిపూర్ రాష్ట్రంలో మైతిలు, కుకిలు, నాగాల జాతుల మధ్య ఘర్షణలను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం తో పాటు మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యాయని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జాతీయ కౌన్సిల్ సభ్యులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజి రెడ్డి విమర్శించారు. కరీంనగర్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో శాంతి భద్రతలు క్షీణించాయని ప్రకటించి, మే 4వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఆర్టికల్ 355 ను అమలులోకి తెచ్చిందన్నారు. ఆ రోజు నుండి రాష్ట్ర శాంతి భద్రతల పరిరక్షణ అధికారం కేంద్రం చేతిలోకి వచ్చేసిందని, అప్పటి నుంచి జరిగిన ప్రతి హింసకాండకూ, ప్రతి నేరానికీ ప్రత్యక్ష బాధ్యత కేంద్ర హోమ్ శాఖా మంత్రి, దేశ ప్రధానమంత్రిదేనన్నారు. గత 85 రోజులుగా ఘర్షణలు జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అదుపు చేయడంలో విఫలం చెందారని, మహిళల పై వారి భర్తల ముందే అఘాయిత్యాలు చేయడం, కుటుంబ సభ్యులను వారి ముందే చంపడం, కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న సైనిక అధికారి తన కళ్ళముందే ఘోరం జరుగుతున్నా భార్యను రక్షించుకోలేకపోయానని దుఃఖం వ్యక్తం చేయడం ప్రపంచాన్ని దిగ్భ్రాంతి కలిగించిందన్నారు. జరుగుతోన్న ఘటనలకు బాధ్యత వహించి రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని




డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు కె.తేజ్ దీప్ రెడ్డి, చొప్పదండి నియోజకవర్గ కన్వీనర్ పెద్దల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు

### క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించిన మనోజ్‌గౌడ్



సుల్తానాబాద్,జూలై 26 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామ ఇటుక బట్టిల వద్ద బుధవారం లారీ,బైక్ ఢీ కొనడంతో రేగడిమద్దికుంటకు చెందిన కుర్ర రాము,నర్సాపూర్‌కి చెందిన వ్యాన్ డ్రైవర్ యాదగిరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని బిఆర్ఎస్ నాయకులు తాళ్ళపల్లి మనోజ్‌గౌడ్ తక్షణం అంబులెన్స్ పిలిపించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆసుపత్రికు తరలించారు.

## సబితం వాటర్ ఫాల్స్ పడి యువకుడి మృతి



పెద్దపల్లి,జూలై 26 (మనం న్యూస్) : ప్రమాదశాత్తు వాటర్ ఫాల్స్‌లో పడి యువకుడు మృతి చెందిన సంఘటన పెద్దపల్లి జిల్లా సబితం వాటర్ ఫాల్స్ వద్ద బుధవారం చోటుచేసుకుంది. కరీంనగర్ లోని కిసాన్‌నగర్‌కు చెందిన మానుపాటి వెంకటేష్ తన స్నేహితులతో కలిసి వాటర్ ఫాల్స్ సందర్శనకు వచ్చి ప్రమాదశాత్తు వాటర్ ఫాల్స్ పడి మృతి చెందాడు. వాటర్ ఫాల్స్ వద్ద నీటి ప్రవాహం అధికంగాఉందని ఎవరు సందర్శనకు రావద్దని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి పోలీసులు ఎన్ని మార్లు విన్నవించిన ప్రజలు పట్టించుకోక ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసులు హెచ్చరించారు. మృతదేహాన్ని వెలికి తీసేందుకు పోలీసులు స్థానికుల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వంద శాతం ప్రసవాలు జరిగితే భ్రూణ హత్యలుండవు

### జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్ రావు



సిరిసిల్ల అర్బన్, జులై 2023 (మనం న్యూస్): ప్రభుత్వ ఆసుపత్రుల్లో వంద శాతం ప్రసవాలు జరిగేలా చూస్తే భ్రూణ హత్యలు అనేవే ఉండవని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎ.సుమన్ మోహన్ రావు అన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో పిసి, పిఎన్డీటి యాక్ట్ జిల్లా అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీసం 80 శాతం సంస్థాగత ప్రసవాల సంఖ్యను పెంచేందుకు జిల్లా కలెక్టర్ మిషన్ 80 కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మిషన్ 80 లక్ష్య సాధనకు క్షేత్రస్థాయిలో వైద్యారోగ్య శాఖ మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది కృషి చేస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లాలో భ్రూణ హత్యలు జరగకుండా చూసేందుకు గట్టి నిఘా పెట్టామని అన్నారు. ఎవరైనా భ్రూణ హత్యలకు పాల్పడినా, లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు తెలిసినా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో పిసి, పిఎన్డీటి యాక్ట్ జిల్లా అడ్వైజరీ కమిటీ మెంబర్‌లు, జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ రజిత, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మహేష్, జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం, డాక్టర్ శోభారాణి, చింతోజు భాస్కర్, రామానుజమ్మ, బాలయ్య లు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలపై అవగాహన కార్యక్రమం



వీణవంక-జూలై 26(మనం న్యూస్): మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో రెవెన్యూశాఖ జూనియర్ అసిస్టెంట్ సోమేశ్వర్ బుధవారం బిఎల్‌ఓలకు, గ్రామస్తులకు ఈవీఎంల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మహేందర్, విఆర్‌ఏ కృష్ణ, ఏఈఓ రాకేష్, బిఎల్‌ఓ శారధ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణకు జీవితం అంకితం చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్



**17 ఏండ్ల వయస్సులోనే 50 ఏండ్ల భవిష్యత్ ఆలోచన**

**జయశంకర్ విగ్రహ ఆవిష్కరణ చేయడం నా అదృష్టం**

**మహానీయుల విగ్రహాల ఏర్పాటు ఆలోచన చాలా గొప్పది**

**అభివృద్ధికి ఆరాటపడ్డ నాయకుడు పుట్ట మధుకర్**

**ప్రజల్లో చైతన్యం కోసం పోరాటం చేయడం గొప్ప విషయం**

**ప్రజలు పుట్ట మధుకర్ ఆవేదనను అర్థం చేసుకోవాలే**

**మాజీ శాసన స్పీకర్,ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి**



మంథని,జూలై 26 మనం న్యూస్ ః తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని మాజీ శాసన సభ స్పీకర్,మాజీ ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ సిరికొండ మధుసుధనాచారి అన్నారు. మంథని పట్టణంలోని బొక్కలవాగు వంతెనపై పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొపెసర్ జయశంకర్ విగ్రహాన్ని పెద్దపల్లి,భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్మన్‌లు పుట్ట మధూకర్,జక్కు శ్రీహర్షిణీ రాకేష్,మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం పట్టణంలోని ఎస్ఎల్బీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసింది జయశంకర్ అని అన్నారు. తనకు జయశంకర్ గురువు అని,చిన్న తనం నుంచే ఆయనతో అనుబంధం ఉందన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత జయశంకర్ మార్గనిర్ధేశంలోనే ముందుకు సాగానన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం తెలంగాణ ఉద్యమం ఉధృతంగా సాగుతున్న సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వెన్నంటి ఉంటూ గొప్పగా ఆలోచన చేస్తూ సీఎం కేసీఆర్‌ను ముందుకు నడిపించారని ఆయన పేర్కొన్నారు. జయశంకర్ చిన్నతనం నుంచే ప్రత్యేక రాష్ట్రం కోసం ఆరాటపడేవారని,17 ఏండ్ల వయస్సులోనే తెలంగాణకు జరిగే అన్యాయాల గురించి,తెలంగాణ భవిష్యత్ గురించి ఆలోచన చేసిన గొప్ప మేధావి అని కొనియాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1952–53 లో ఆంధ్రప్రదేశ్,ఆంధ్ర,తెలంగాణ వేర్వేరుగా ఉండేవని,ఆనాడు ఆంధ్ర రాష్ట్రం మద్రాస్ రాష్ట్రంలో ఉండేదని,మనం నిజాం సర్కార్‌లోని హైదరాబాద్ రాష్ట్రంలో ఉండే వాళ్లమని అన్నారు. 1947 లో దేశానికి స్వాతంత్ర్యం రాగా 1948 లో హైదరాబాద్ రాష్ట్రానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అటుతర్వాత మద్రాసీలకు ఆంధ్రులకు జరిగిన వివాదంతో ఆంధ్రా వేరైందని,ఈ క్రమంలో తెలంగాణ ఆంధ్ర కలుపాలని వచ్చిందని,ఆనాడు జయశంకర్ తో పాటు కొందరు విద్యార్థి నాయకులు ప్రతిఘటించారని తెలిపారు. అటు తర్వాత 2009 లో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంతో ఉద్యమం ఉధృతంగా నడుస్తున్న క్రమంలో అప్పటి సమైఖ్యాంధ్ర ముఖ్యమంత్రి ఉద్యమాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేశారని ఆయన అన్నారు. అలాంటి సంఘటనలు చూసిన తాను జయశంకర్ వద్దకు వెళ్లి ఎందుకు తెలంగాణ ఉద్యమాన్ని ఎత్తుకున్నారని,అసలు తెలంగాణ వస్తదా రాదా అని అడిగినట్లు చెప్పారు. 17 ఏండ్ల వయస్సులో చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారని,మద్రాసోళ్లు,ఇంగ్లీసోళ్ల పాలనలో 200 ఏండ్ల వయస్సులోనే జయశంకర్ గొప్పగా ఆలోచన చేశారని,ఈ ప్రాంత ప్రజలు ఎందుకు ఆలోచన చేయడంలేదని ఆయన ప్రశ్నించారు. మంథని ఎమ్మెల్యే గెలిచిన పుట్ట మధుకర్ తన నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంత ఆరాటపడ్డాడో తనకు తెలుసునని,ఆనాడు తాను శాసనసభ అధిపతిగా ఉండి ఎంతో అభివృద్ధి చేశానో పుట్ట మధుకర్ ఎమ్మెల్యేగా ఈ ప్రాంతానికి అంత అభివృద్ధి చేశారని,తనతో అభివృద్ధిలో పోటీపడ్డ గొప్ప నాయకుడు పుట్ట మధుకర్ అని కోనియాడారు. మంథని నియోజకవర్గ ప్రజలు అనేక ఏండ్లుగా పడుతున్న ఇబ్బందులను చూసి వారిలో చైతన్యం తీసుకురావాలని ఆలోచన చేయడం గొప్ప విషయమన్నారు. ఒక నాయకుడికి నాలుగు లక్షణాలు ఉండాలని,తన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే తపన,నియోజకవర్గంపై అవగాహన ,పనిచేస్తాననే ఆత్మ విశ్వాసం,కార్యాచరణ అనే లక్షణాలు ఉండాలని అలాంటి లక్షణాలు పుట్ట మధుకర్‌లో ఉన్నాయని ఆయన అన్నారు. మన కోసం మన భవిష్యత్ తరాల కోసం త్యాగాలు చేసిన 23 మంది మహానీయుల విగ్రహాలను ఏర్పాటు చేసి వారి చరిత్రను చాటి చెప్పడం అభినందనీయమని, ప్రజలు సైతం ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. పుట్ట మధుకర్ ఎవరికోసం ఆరాటపడుతున్నాడో,ఆయన ఆవేదన ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం అదృష్టంగా బావిస్తున్నానని,తనకు ఈ అవకాశం కల్పించిన జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## చైతన్యం లేకనే 40 ఏండ్లు ఒకే కుటుంబం పాలిస్తోంది

జెడ్పీ చైర్మన్ పుట్టు మధుకర్ ః అట్టడుగు వర్గాల్లో చైతన్యం లేదని గ్రహించిన ఎమ్మెల్యే కుటుంబం 40 ఏండ్లుగా అధికారంలో ఉంటూ పరిపాలన చేస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. రెండు రోజుల క్రితం కరీంనగర్‌లో జరిగిన బీసీ గర్జనలో పాల్గొన్న మంథని ఎమ్మెల్యే బీసీలకు బిఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం ఏమీ చేస్తలేదని మాట్లాడిన తీరు విడ్డూరంగా ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ బీసీలకు ఏం చేస్తాలేదని మాట్లాడుతుంటే బీసీలే వినడం ఎంత వరకు సమంజమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం,సీఎం కేసీఆర్ ఒక బీసీ బిడ్డకు శాసనసభ స్పీకర్ పదవి,మరో బీసీ బిడ్డకు ఎమ్మెల్యే పదవులు ఇచ్చారని ఆయన అన్నారు. 40 ఏండ్లు అధికారంలో ఉన్న పాలకులు బీసీ వర్గాలకు ఏమీ చేయలేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల్లో చైతన్యం తీసుకురావాలనే ఆలోచన చేశామని,ఆనాడు అట్టడుగు వర్గాల కోసం జీవితాలు,ప్రాణాలు త్యాగం చేసిన మహానీయుల చరిత్రను తెలుసుకుంటేనే ప్రజల్లో చైతన్యం వస్తుందని వారి విగ్రహాలను నెలకొల్పుతు వారి చరిత్రను చాటి చెబుతున్నామని ఆయన అన్నారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన ధన్వాడలో ఏం అభివృద్ధి చేశారని ఎంత మందికి ఇండ్లు కట్టించారని భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ – రాకేష్ ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పకుండా 40 ఏండ్ల క్రితం శ్రీపాదరావు తల్లి ప్రజలకు సల్ల పోసిందిన గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన ఎద్దేవా పలికారు. ఏ ఒక్క పేద కుటుంబానికి చెంచడు నీళ్లు పోసిన పాపాన పోలేదన్నారు. 60 శాతం బీసీలు,20 శాతం ఉన్న ఎస్సీలు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. సబ్బండ వర్గాలను గుర్తిస్తూ వారి సంక్షేమం కోసమే సీఎం కేసీఆర్ నిరంతరం కృషిచేస్తున్నారని,ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని ఆయన అన్నారు. ప్రపంచ చరిత్రలోనే ఒక్క రక్తం చుక్క కింద పడకుండా,లాఠీచార్జీలు జరుగకుండా ప్రశాంతవాతారణంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడంలో జయశంకర్ పాత్ర కీలకమైందని,ఆనాడు సీఎం కేసీఆర్ వెనకుండి ఉద్యమాన్ని ముందుకు నడిపించిన గొప్ప మేధావి జయశంకర్ అని కొనియాడారు. జయశంకర్ విగ్రహాన్ని నెలకొల్పే అవకాశం తనకు రావడం ఏ జన్మలో తాను చేసుకున్న పుణ్యమో అని అన్నారు. 4 కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చడంలో జయశంకర్ ప్రాత మరువలేనిదని ఆయన కొనియాడారు. మహానీయుల చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని,మహానీయుల స్ఫూర్తితోనే వెలుగులు వస్తాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. చరిత్ర తెలుసుకోక పోతే ఇంకా బానిసలుగానే మిగిలిపోతామని ఆయన అన్నారు. మహానీయులవు ఒక్క కులానికే పరిమితం చేయవద్దని,మహానీయులు అందరికోసం పోరాటం చేశారనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మనలో చైతన్యం లేకపోవడంతోనే కాంగ్రెస్ పార్టీ విభజించి పాలిస్తోందని,మాయమాటలతో మభ్యపెట్టి అధికారం చేజిక్కించుకోంటోదని ఆయన తెలిపారు. ఆనాడే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన చేసి మంచి నాయకుడిని ఎంచుకునేందుకు సీక్రెట్ ఓటు ఇచ్చాడని,ఆ సీక్రెట్ ఓటును ప్రజలు సక్రమంగా వినియగోంచుకోక పోవడం మూలంగానే ఈనాడు అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును వినియోగంచుకునే సమయంలో ఆలోచన చేయాలని,మన కోసం పనిచేసే మంచి నాయకుడిని ఎన్నుకోవాలని ఆయన సూచించారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసమే తన ఆరాటం,పోరాటం,తపన ఉంటుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండ శంకర్,మున్సిపల్ కౌన్సిలర్స్,ప్రజా ప్రతినిధులు,అధికారుల బిఆర్ఎస్ మండల నాయకులు,పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

---

## ప్రజారోగ్యంపై చిత్తశుద్ధి ఉంటే..

## తక్షణమే గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ముకుంద రెడ్డి

హుజురాబాద్ రూరల్, జులై 26 (మనం న్యూస్)ః గ్రామపంచాయితీ కార్మికులు గత 21 రోజులుగా నిర్వహిస్తోన్న సమ్మె వల్ల పారిశుధ్య పనులు లోపించి, పరిసరాలు అపరిశుభ్రంగా తయారయ్యాయని, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజారోగ్యంపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గీట్ల ముకుందరెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో కొనసాగుతోన్న పంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని సిపిఎం హుజురాబాద్ జోన్ కార్యదర్శి వెల్మరెడ్డి రాజిరెడ్డితో కలిసి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ముకుంద రెడ్డి మాట్లాడుతూ విఆర్ఎలను రెగ్యులరైజ్ చేసినట్లుగానే గ్రామ పంచాయతీ సిబ్బందినందరినీ పర్మినెంట్ చేయాలని, ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సఫాయి అన్నా, సలామ్ అన్నా.. అనగానే గ్రామపంచాయతీ సిబ్బంది కడుపులు నిండవని, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం హుజురాబాద్ జోన్ కమిటీ సభ్యులు గుండేటి వాసుదేవ్, కదిరే రమేష్, పిట్టల తిరుపతి, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బి రమాపతి రావు, మండల నాయకులు మహిపాల్, అరవింద్, రాములు తదితరులు పాల్గొన్నారు

